జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ సోమవారం 10 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 189 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 1.46 । చంద్రాస్తమయం: 2.20 తిథి: బహుళ దశమి ఉ. 11.13 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి మ. 3.18 వరకు, తదుపరి మృగశిర యోగం: ధృవం ఉ. 8.23 వరకు, తదుపరి వ్యాఘాతం తె. 5.20 వరకు, తదుపరి హర్షణం కరణం: భద్ర ఉ. 11.13 వరకు, తదుపరి బవ రా. 10.00 వరకు, తదుపరి బాలువ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నేడే ఆఖరు

## ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది

- రాత్రి 12 గంటల వరకు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశం
- ఫారం ఇవ్వకుంటే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు
- భవిష్యత్తులో పౌరులకు కీలకంగా మారనున్న సర్--2026 జాబితా
- తుది జాబితాలో పేరు లేకుంటే భవిష్యత్తులో చిక్కులు
- మళ్లీ కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటే తిప్పలు



హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)-2026 కార్యక్రమంలో భాగంగా మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి ఇంకా సమర్పించలేదా? అయితే త్వరపడండి. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది. ఫారం ఇవ్వకుంటే ఈ నెల 17న ప్రచురించనున్న సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరును తొలగించనున్నారు. ఒకవేళ ముసాయిదా జాబితాలో పేరు తొలగిస్తే మళ్లీ కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి ఫారం--6 దరఖాస్తు చేసుకోక తప్పదు. దీనికితోడు సర్--2002 ఓటర్ల జాబితాలో ఉన్న మీ ఓటు లేదా మీ బంధువుల ఓట్ల వివరాలను స్వీయధ్రువీకరణ ఫారంలో నింపి ఇవ్వాల్సి ఉంటుంది. సర్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుతోపాటు -

# విద్యుత్‌నగర్‌లో భారీ చోరీ కలకలం!



ఉపాధ్యాయురాలి ఇంటి తాళం పగులగొట్టి చోరీ

16 తులాల బంగారం.. 30 తులాల వెండి ఆభరణాలు మాయం

బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

# జగదాంబ మాత ఆశీస్సులు.. ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే అయ్యాను

ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

తీజ్ ఉత్సవాలకు బంజారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు

తాండాల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు.. కల్పిస్తా

దేవి తాండాకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు చొరవ తీసుకుంటా



# వానర మూకలతో గ్రామాలు బెంబేలు



ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. అడవుల్లో సరైన ఆహారం, లేకపోవడంతో వేల సంఖ్యలో వానరాలు గుంపులుగా గ్రామాల్లోకి వచ్చి ప్రజలకు నానా ఇబ్బందులు పెడుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్లపై ఉన్న పెంకులను, రేకులను కోతులు నిత్యం విరగొడుతున్నాయి. ఇంటి ముందు ఎండబెట్టిన తినుబండారాలను తినేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. కిరాణా దుకాణాలపై కూడా దాడి చేసి సరుకులను పాడు చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయి.



## పోచారం తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు -- ముఖ్య అతిథి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం తండా, రాంపూర్ తండాలో ఘనంగా నిర్వహించిన “తీజ్” పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సోదర సోదరీమణు లందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం వారి ఆనందోత్సాహాల్లో భాగస్వాములయ్యారు. తీజ్ పండుగలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో పెంచిన గోదుమ గడ్డి బుట్టలను (తీజ్) ఎత్తుకుని, బంజారా సోదరీమణులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జగదాంబ మాత ఆశీస్సులు.. ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే అయ్యాను:





**ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి తీజ్ ఉత్సవాలకు బంజారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు తాండాల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు.. కల్పిస్తా**

**దేవి తాండాకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు చొరవ తీసుకుంటా**

ఇందల్వాయి మండల కేంద్రంలోని దేవి తాండాలో ఆదివారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి సతీసమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీజ్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, బంజారా మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. తీజ్ పండుగ సందర్భంగా పెళ్లికాని యువతులు మంచి భర్తను పొందాలని, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపడతారు. గోధుమలతో అంకురాలను పెంచి, సంప్రదాయ నృత్యాలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ వేడుకలో ప్రత్యేకత. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి వెదురు బుట్టలను ఎత్తి తీజ్ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. జగదాంబ మాత ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదం వల్లనే తాను



ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. బంజారా సమాజం ఎంతో నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించే తీజ్ ఉత్సవాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని పేర్కొన్నారు. తాండాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, తన వంతుగా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన నీటి ట్యాంకులు, విద్యుత్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేవి తాండా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడానికి తన వంతు చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. తాండాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని చెప్పారు.

దేవి తాండాలోని ఆలయ ప్రాంగణంలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న కల్యాణ మండపం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధితో పాటు తాండాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగదాంబ మాత ఆశీస్సులతో, ప్రజల సహకారంతో తాండాలను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, అంబర్ సింగ్, హన్మండ్లు, దేవి తాండా సర్పంచ్ గణేష్, గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్ ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గంగమని గంగారాం. గన్నారం సర్పంచ్ శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజలు, బంజారా మహిళలు, యువతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రేకుల షెడ్ ధ్వంసం.. దాడి చేశారంటూ ఫిర్యాదు..



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు. 9..** సాలూరలో తన స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్‌ను ధ్వంసం చేసి, తనపై, కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ సాలుర గ్రామానికి చెందిన ఆలేవర్ ఆనంద్ బోధన్ రూరల్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. సాలుర శివారులోని సర్వే నంబర్ 1962లో 242 చదరపు గజాల స్థలాన్ని రిజిస్టర్ సేల్ డీడ్ నంబర్ 2252/2023 ద్వారా కొనుగోలు చేసి, గ్రామ పంచాయతీ అనుమతులతో రేకుల షెడ్, ఫ్లోరింగ్ టైల్స్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 8న సాలుర గ్రామ సర్పంచ్ భర్త సోలం రవి, ఉప సర్పంచ్ సురేష్ పటేల్ ,డిస్కో సాయిలు, వార్డు సభ్యులు జాఫర్, కల్లూరి బాసిర్, గైని అరవింద్, బగం శ్రీకాంత్ తదితరులు గుంపుగా వచ్చి తన స్థలంలోకి ప్రవేశించి రేకులు, ఫ్లోరింగ్ టైల్స్ ధ్వంసం చేశారని ఆరోపించారు. తనపై, కుటుంబ సభ్యులపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. అలాగే డిస్కో సాయిలు రూ.లక్ష డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకపోవడంతోనే దాడికి పాల్పడ్డారని ఆనంద్ ఆరోపించారు. ఈ ఘటనలో సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. స్థల వివాదంపై గతంలోనే గ్రామ పంచాయతీకి లీగల్ నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఘటనకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆనంద్ కోరారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ముప్కాల్ లో జెండా ఆవిష్కరణ.




**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 9** మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొలిమి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. యువజన కాంగ్రెస్ సిద్ధాంతాలు, రాహుల్ గాంధీ నాయకత్వం గురించి ప్రసంగించారు. మండల యూత్ అధ్యక్షులు ధనుష్ యాదవ్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లూర్ యూత్ అధ్యక్షులు ఫణిధర్ గౌడ్, నల్లూరు గ్రామ అధ్యక్షులు గంగాధర్, నల్లూర్ సర్పంచ్ గంగాధర్, ప్రవీణ్ కుమార్, రవి బాబురావు, రాజు, మల్లారెడ్డి తో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా కరాటే బెల్ట్, సర్టిఫికెట్ల ప్రదానం



**ప్రజా జ్యోతి బోధన్, ఆగస్టు 09:** బోధన్ పట్టణంలో ఆదివారం రోజున ఓకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ (రాహీూూ) స్కూల్ ఆఫ్ కరాటే ఆధ్వర్యంలో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వీ.ూ. సలాం మాస్టర్ పర్యవేక్షణలో కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కరాటేలో ప్రతిభ కనబరిచి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ స్థాయిల్లో బెల్టులు ప్రదానం చేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన వారిలో రష్మి, కృష్ణ, పి. ఆర్య, పి. అవంతిక ఉన్నారు. బ్రౌన్ బ్లాక్ బెల్ట్ను జావెరియా ఫాతిమా సాధించగా, బ్రౌన్ బెల్ట్ను పి. నాగ వివాంశ్ అందుకున్నారు. అలాగే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నూరత్ బేగం, అఫ్షాన్ జబీన్, వీ.ూ. నబీల్, రష్మి, కృష్ణ, విశ్వజిత్లను ఈ సందర్భంగా అభినందించారు. ముఖ్య అతిథి సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ కరాటే శిక్షణ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లోనూ రాణించాలని సూచించారు. చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వీ.ూ. సలాం మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. బెల్టులు, సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను తల్లిదండ్రులు, అకాడమీ నిర్వాహకులు అభినందించారు.

## వైభవంగా బోనాల పండుగ

**- బోనం ఎత్తి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పద్మశారత్ రెడ్డి..**



**ప్రజా జ్యోతి బోధన్ ఆగష్టు 09:** బోధన్ పట్టణం 1వ వార్డు ఆచన్పల్లిలో ఆషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, బాజా భజంత్రీల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి ప్రత్యేక అథిదిగా పాల్గొని బోనం ఎత్తి కాలనీ వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ,రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు పాడి పంటలతో వృద్ధి చెందాలని , ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆచన్పల్లిలోని కాలనీ మహిళలు ,చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో పసుపు కుంకుమ ,పువ్వులు ,వేపకొమ్మలతో అలంకరించిన బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొదట బంగారు మైసమ్మ ఆలయములో బోనాలు ,నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .అనంతరం అక్కడినుండి ప్రారంభమై న బోనాల ఉత్సవం ఆచన్పల్లిలోని పోచమ్మ తల్లి ఆలయం వరకు కొనసాగి అమ్మ వారికి బోనాల నైవేద్యం సమర్పించి కాలనీ వాసులందరు సుఖసంతోషాలతో ,అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం నుంచే దేవీ మాత నామస్మరణలతో అమ్మవారి ఆలయాల ప్రాంగణాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి . అత్యంత వైభవంగ భక్తి పారవశ్యములో పూజా కార్యక్రమాలు,బోనాలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు ,మహిళలు ,బాల బాలికలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

## చిన్నారులు, పశువులకు పొంచిన ప్రమాదం



**ప్రజా జ్యోతి, ఆగస్టు 9,** పోతంగల్ మండల కేంద్రంలోని జల్లపల్లి ఫారం గ్రామంలోని రోడ్డు ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, ప్రమాదకర స్థితిలో ఉంది. ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్న సపోర్ట్ స్తంభం సైతం వంగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంధోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ చిన్నారులు, పశువులకు అందేంత తక్కువ ఎత్తులో ఉండడం మరింత ప్రమాదకరంగా మారింది. రోడ్డు ప్రక్కనే ఉండడంతో నిత్యం ప్రజలు, పశువులు అటుగా వెళుతుంటారు. ప్రమాదవశాత్తు చిన్నారులకు లేదా పశువులు ట్రాన్స్ ఫార్మర్ ను తాకితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వంగిన స్తంభాన్ని సరిచేసి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాక్లూర్ తండాలో ఘనంగా తీజ్ పండుగ





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్ట్. 9** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గంగారాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని మాక్లూర్ తండాలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. నాయకులు అనిల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తండా ప్రజలు, యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలకు ప్రతీకగా నిర్వహించే తీజ్ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు తెలిపారు. ఆరాధ్య దైవమైన జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పెళ్లికాని యువతులు తీజ్ పండుగలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే భగవంతుని ఆశీర్వాదాలు లభిస్తాయని, మంచి జీవిత భాగస్వామి లభించి భవిష్యత్తు సుఖసంతోషాలతో సాగుతుందని గిరిజనుల విశ్వాసం. ఈ నమ్మకంతో తీజ్ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ పండుగ సందర్భంగా తండాలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో దేవి సింగ్ నాయక్. పండరి నాయక్. కారో భారీ లవడా అనిల్ నాయక్. తారాచంద్ నాయక్. సుభాష్ నాయక్. రాథోడ్ రవి నాయక్. రాథోడ్ పండరి నాయక్. కిషన్ నాయక్. బాలాజీ నాయక్. సురేష్ నాయక్. పండరి నాయక్. నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్పల్లి ఎస్ఐ పై ఎమ్మెల్యే కు ఫిర్యాదు

**ప్రజా జ్యోతి (ధర్పల్లి)** ధర్పల్లి ఎస్సై సందీప్ పై గ్రామానికి చెందిన పలువురు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది ఇరువురు వ్యక్తుల మధ్య నెలకొన్న భూమి వివాదంలో తమకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ ఎస్ఐ ఏకపక్షంగా వ్యవహరిస్తు తమపై తప్పుడు కేసులు నమోదు చేశారని వారు ఆరోపించినట్లు తెలిసింది తమపై వచ్చిన ఫిర్యాదు కాపి చూపించకుండా మా వివరణ కూడా తీసుకోకుండానే పోలీసులు కేసులు నమోదు చేశారని ఎమ్మెల్యే ముందు తమ గోడును వెల్లబోసుకున్నట్లు తెలిసింది ఈ కేసుపై సరైన విచారణ జరపకుండా పోలీసులు ఫిర్యాదుదారుడిని వెనుకేసుకొస్తున్నారని వివరించినట్లు తెలిసింది ఈ మేరకు తమకు న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిసింది

## ముప్కాల్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు.



**ముప్కాల్,( ప్రజా జ్యోతి ) ఆగస్టు 9** మండల కేంద్రంలో నాయకుపోడు సేవ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతో ప్రారంభమైంది. ఆదివాసీ జాతి పోరాటాలు, త్యాగాలు, సంస్కృతిని గుర్తు చేసుకున్నారు. నాయకుపోడు సేవ సంఘం ముప్కాల్ మండల అధ్యక్షులు కంచు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ, విద్య, వైద్యం, భూహక్కుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వేడుకల్లో సంఘం అధ్యక్షులు కనుగుట్ట లింగన్న,కంచు గంగాధర్, మేకల రవి, అక్షయ్, విజయ్,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి శోభ తెచ్చారు.

# పోచమ్మ తల్లి..చల్లంగా చూడు..!

ఎల్లారెడ్డిలో ఘనంగా బోనాలు




**ఎల్లారెడ్డి, ఆగస్టు 09( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ భక్తులు బోనమెత్తారు. బోనాల ఊరేగింపు కార్యక్రమంలో ఎల్లారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లి చల్లంగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఆషాడం మాసంలో ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ ముత్యాల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ..అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకొన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఎంతో నియమనిష్టలతో మహిళలు భక్తి భావంతో బోనాలను తలపై ఎత్తుకొని సాయంత్రం ఆలయాలకు బయలు దేరారు. చిన్న పెద్ద అంతా కలిసికట్టుగా పోచమ్మ తల్లికి బోనం సమర్పించేందుకు తరలి రావడంతో ఎల్లారెడ్డి పట్టణం జనంతో నిండిపోయాయి. ఆశేష భక్తజనంతో పోచమ్మ తల్లి నామస్మరణంతో మార్మోగయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సోసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త క్రమశిక్షణ ఉల్లంఘన

-- ఇర్ఫాన్ సస్పెన్షన్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇర్ఫాన్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన నేపథ్యంలో, పార్టీ నిబంధనల ప్రకారం ఇర్ఫాన్ ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ,పార్టీ ఐక్యత, నాయకత్వ నిర్ణయాలను గౌరవించడం అత్యంత ముఖ్యమైన అంశాలు. పార్టీ సిద్ధాంతాలకు, అనుగుణంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, డిసిసి అధ్యక్షులు ఆలే మల్లికార్జున్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల అధ్యక్షుడు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్ కార్యకర్తలతో ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ సిద్ధాంతాల మేరకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పార్టీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి రావు ఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రవీందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు గాండ్ల రంజిత్, ఎండి అద్నాన్, టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, బైరు యాదవ్, ఇతర తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ బోనాలు

-- నెంబర్ 1 డిపో ఆధ్వర్యంలో



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఒకటవ డిపో గౌడ సంఘం సభ్యులు ఆషాడ మాసం సందర్భంగా ఘనంగా అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి అమ్మవార్లకు బోనాల సమర్పణ అత్యంత ప్రాధాన్యతని ఆషాడమాస బోనాల వేడుకలు ఆచార సంప్రదాయాలు ఉట్టి పడేలా డప్పు చప్పులతో, మంగళ వాయిద్యాలతో, మహిళలు బోనాలు కులదైవం ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకటవ డిపో గౌడ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు,ఇందులో భాగంగానే రామారెడ్డి మండల కేంద్రంలోని ఒకటవ డిపో గౌడ సంఘం సభ్యులు స్థానిక ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురిసి రైతన్నలు ఆనందంగా ఉండా లని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు నిర్వహించి, భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒకటో నెంబర్ డిపో అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ గౌడ్, సంఘ సభ్యులు రంగు రవీందర్ గౌడ్,ఏం. రాజేందర్ గౌడ్, రమేష్ గౌడ్, పి.లింగం గౌడ్, గౌడ సంఘం అధ్య క్షులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్‌నగర్‌లో భారీ చోరీ కలకలం!

ఉపాధ్యాయురాలి ఇంటి తాళం పగులగొట్టి చోరీ

16 తులాల బంగారం.. 30 తులాల వెండి ఆభరణాలు మాయం

బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 09 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణంలోని విద్యుత్‌నగర్ కాలనీలో ఓ ఉపాధ్యాయురాలి ఇంట్లో చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో భద్రపరిచిన భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**పాఠశాలకు వెళ్లి.. తల్లి ఇంట్లో బస**

విద్యుత్‌నగర్ కాలనీకి చెందిన లావణ్య ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల 07.08.2026న ఆమె పాఠశాలకు వెళ్లారు. అనంతరం పాఠశాల నుంచి తిరిగి వచ్చి తన తల్లి ఇంటికి వెళ్లారు. రాత్రి అక్కడే ఉండిపోయారు. మరుసటి రోజు ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. దీంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన ఆమె ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు.

**బీరువా పరిశీలించగా ఆభరణాలు మాయం**

ఇంట్లోని బీరువాను పరిశీలించగా అందులో భద్రపరిచిన ఆభరణాలు కనిపించలేదు. బీరువాలో ఉండాల్సిన సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఇంటి తాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు పేర్కొన్నారు.

**కేసు నమోదు.. దర్యాప్తు ముమ్మరం**

బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన పోలీసులు ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఇంటి తాళం పగులగొట్టిన తీరు, బీరువాను తెరిచిన విధానం తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా చోరీ జరిగిన సమయంలో కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించారా? బాధితురాలు ఇంటి నుంచి వెళ్లిన విషయం ఎవరెవరికి తెలుసు? అనే కోణాల్లోనూ పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి అనుమానితులను గుర్తించే దిశగా పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

**కాలనీలో ఆందోళన**

విద్యుత్‌నగర్ కాలనీలో ఇంటి తాళం పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురైన విషయం తెలియడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. నివాస ప్రాంతాల్లో ఇలాంటి చోరీలు జరగకుండా పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ఇంటి యజమానులు కూడా తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన**

ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను సాధ్యమైనంత వరకు ఇంట్లో ఉంచకుండా భద్రంగా చూసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఎక్కువ సమయం పాటు ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే పొరుగువారికి సమాచారం ఇవ్వడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనించాలని కోరుతున్నారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచిస్తున్నారు. విద్యుత్‌నగర్ కాలనీలో జరిగిన ఈ చోరీ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# తెలుగు తల్లి కీర్తి కిరీటం సుందర కవి

-- శంకరంబాడి సుందరాచారికి నీరాజనం

-- ఆగస్టు 10 శంకరంబాడి సుందరాచారి

-- 112వ జయంతి

గుమ్మడి లక్ష్మీనారాయణ,సామాజిక రచయిత



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** 'రవిగాంచని చోటును కవిగాంచున్ ' అనే నానుడిని నిజం చేస్తూ, ఈ తెలుగు నేలపై మాతృమూర్తి (తెలుగుతల్లి ) ని కీర్తించిన తొలి సాహితీ వేత్త శంకరంబాడి సుందరాచారి. ప్రతిరోజు పాఠశాల ప్రారంభానికి దినచర్యకు ముందు ముఖ్యభాగమైన ప్రార్ధన గీతంలో ముఖ్యంగా "మా తెలుగు తల్లికి మల్లె పూదండ' ఆలపించడం విధితమే. తెలంగాణ ఏర్పడిన తరువాత అక్కడ 'జయ జయహే' గీతం పాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మారుమోగిన మా తెలుగు తల్లిని, గీత రచయిత సుందరాచారిని మననం చేసుకోవడం అంటే అది మన ప్రధాన కర్తవ్యం. శంకరంబాడి సుందరాచారి చిత్తూరు జిల్లా తిరుపతిలో 1914, ఆగస్టు 10న జన్మించారు. మదనపల్లెలో ఇంటర్మీడియట్ వరకు చదివారు. ఓ సందర్భంలో తండ్రి మందలించాడని జంధ్యాన్ని తెంపి, ఇల్లు వదిలి పెట్టిన సుందరాచారి కొన్నాళ్ళు తిరుపతిలోనే హోటళ్ళలో సర్వర్ గా, రైల్వే స్టేషన్లో దినసరి కూలీగా పనిచేశాడు. ఇలా భుక్తి కోసం కొన్ని పనులు చేశాడు. అమితమైన ఆత్మ విశ్వాసం సుందరాచారిది. ఏదైనా తనకు తగిన పని వెతుక్కుందామని మద్రాస్ వెళ్ళాడు. సుందరాచారి మాతృభాష తమిళం. ఐనా తెలుగులోనూ మంచి ప్రావీణ్యం ఉంది. మదరాసులోని ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అధికారులను అడిగాడు. అక్కడే పని చేస్తున్న దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు "నీకు తెలుగు వచ్చా' అని అడుగితే 'మీకు తెలుగు రాదా" అని తెలుగు లోనే సమాధాన మిచ్చి నివ్వెర పర్చాడు సుందరాబారి – ఆంధ్రపత్రిక లో కొన్నాళ్ళు పని చేశాడు. వ్యక్తుల గురించి ప్రత్యేకించి రాయటం ఇష్టం లేక ఆ ఉద్యోగం వదులుకున్నాడు. తర్వాత ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా పని చేశారు. సుందరాచారి గొప్ప (సుందర) కవి.




తేటగీతిలో ఎన్నో పద్యాలు రాశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీత మైన– 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ ....' గీతాన్ని చంధస్సు ప్రకారం ద్విపద లో రాయటం విశేషం. ఆ గీతంలో రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించారు. సుందరాచారి తేటగీతి పద్యాలపై మక్కువతో తన పేరును తేటగీతిలోనే అనగా ' శంకరంబాడి సుందరాచారిగా లిఖించుకున్నాడు. 1948, జనవరి 30 న గాంధీజీ హత్య జరిగినప్పుడు ఆవేదనతో 'బలిదానం' అనే కావ్యం రాశాడు. తిరుపతి వెంకటేశ్వర స్వామి పేరు మకుటంగా 'శ్రీనివాస శతకం" రచించారు. జపమాల, బుద్ధగీతి పేరుతో బుద్ధ చరిత్ర రాశారు. రవీంద్రనాథ్ టాగోర్ గీతాంజలిని తెలుగులోకి అనువదించాడు. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం, సుందర సుధాబిందువులు అనే పేరుతో భావ గీతాలు, జానపద గీతాలు ఇంకా అనేక స్థల పురాణ రచనలు చేశారు. సుందరాచారి చాలా సినిమాలకు పాటలు రాశారు. దీనబంధు సినిమాలో ప్రత్యేకంగా నటించారు. తన రచనా శైలితో సుందర కవిగా పేరొందిన ఆయనకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం "ప్రసన్నకవి" బిరుదుతో సత్కరించింది. సుందర కవి సుందరాచారి సహచరిని వేదమ్మాళ్ ను ప్రేమపెళ్ళి చేసుకోని సుందర గీతాలు రాస్తూ ప్రత్యేకతను చాటుకున్నారు. సహచరి అకాల మరణంతో మనోవ్యధ చెందిన సుందరాచారి 1977, ఏప్రిల్ 8న తిరుపతిలో కాల గమనం చెందారు. 2004లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతిలోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్లో సుందరాచారి జ్ఞాపకార్థం ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేసింది. ఆయన రచనలను నేటి సాహితీ లోకానికి పరిచయం చేయడమే సుందరాచారికి ఘన నివాళీ.

# వానర మూకలతో గ్రామాలు బెంబేలు

ఇళ్ల పెంకులు పీకుతూ పంటలు నాశనం

వాహనదారులపై దాడులు





**ఎల్లారెడ్డి, ఆగస్టు -9(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. అడవుల్లో సరైన ఆహారం, లేకపోవడంతో వేల సంఖ్యలో వానరాలు గుంపులుగా గ్రామాల్లోకి వచ్చి ప్రజలకు నానా ఇబ్బందులు పెడుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్లపై ఉన్న పెంకులను, రేకులను కోతులు నిత్యం విరగొడుతున్నాయి. ఇంటి ముందు ఎండబెట్టిన తినుబండారాలను తినేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. కిరాణా దుకాణాలపై కూడా దాడి చేసి సరుకులను పాడు చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయి. వ్యవసాయ పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. రైతులు సాగు చేసిన కూరగాయల పంటలపై కోతులు ఎగబడి పూర్తిగా నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులపై వందల సంఖ్యలో కోతులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఆహారం కోసం రోడ్డు పక్కన నిలబడటంతో వాహనాల కిందపడి కోతులు మృతి చెందుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కోతులను తరిమే ప్రయత్నం చేసిన వ్యక్తులపై అవి దాడి చేసి గాయపరిచిన ఘటనలు వందల్లో ఉన్నాయి.

**ఈ గ్రామాల్లో అధికంగా సంచారం..!**

హాజీపూర్, హాజీపూర్ తాండ, లక్ష్మపూర్, బాలాజీ నగర్ తాండ, కళ్యాణి, తిమ్మాపూర్, తిమ్మారెడ్డి, మాచపూర్, వెళ్లుట్ల,అడవి లింగల్,మున్సిపాలిటీలోని బాలాజీనగర్ తాండ, గాండిమాసానిపేట్,, లింగారెడ్డిపేట్, తదితర గ్రామాల్లో కోతుల సమస్య అత్యధికంగా ఉంది. గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఆహారం, నీరు లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా స్థానికులు చెబుతున్నారు. ఏళ్ల నుంచి ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల చర్యలు చర్యలు చేపట్టాలి...!**

గ్రామాల్లో సంచరిస్తున్న వానరాలను అటవీ ప్రాంతంలోకి తరలించేలా అటవీశాఖ, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తికి ముప్పు తప్పదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న జైల్‌భరో

**కామారెడ్డి జిల్లాలో జైల్‌భరోను జయప్రదం చేయండి**
**కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి:**
**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపు**



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 09 ప్రజా జ్యోతి** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశంలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసే దిశగా చర్యలు చేపడుతోందని చంద్రశేఖర్ ఆరోపించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడాల్సిన భూములు, వ్యవసాయ వనరులు బడా పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లే విధంగా విధానాలు రూపొందిస్తున్నారని విమర్శించారు.

రైతాంగం తీవ్ర ప్రతిఘటనతో నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం వాటిలోని అంశాలను మరో రూపంలో, దొడ్డిదారిన అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతుల హక్కులను కాపాడేందుకు మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

**నూతన విత్తన సవరణ బిల్లుతో రైతులకు నష్టం**

నూతన విత్తన సవరణ బిల్లు ద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటకు తగిన భరోసా లేకుండా చేసే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో రైతుల ప్రయోజనాలను కాపాడే విధానాలను తీసుకురావాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

విదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశీయ వ్యవసాయ రంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులతో దేశీయ రైతులు పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడితే రైతాంగం మరింత ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

**రైతాంగ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలి**

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగ సంక్షోభంపై పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని చంద్రశేఖర్ అన్నారు. అయితే ప్రజా సమస్యలపై చర్చకు ప్రాధాన్యం ఇవ్వకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించుకునే విధంగా పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయని విమర్శించారు.

రైతులకు పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయ పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, సాగునీరు వంటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి**

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేయడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలను దూరం చేసే ప్రయత్నం జరుగుతోందని చంద్రశేఖర్ ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ కల్పించాల్సిన ప్రభుత్వం, ఆ పథకాన్ని బలహీనపరిచే విధానాలను అవలంబించడం సరికాదన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని, దానిని మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి**

కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వం కార్మిక వర్గ పోరాటాలకు అడ్డుకట్ట వేసే విధంగా విధానాలను అమలు చేస్తోందని చంద్రశేఖర్ విమర్శించారు. కార్మికులపై నిరంకుశత్వాన్ని కొనసాగించేందుకు తీసుకొచ్చిన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ వంటి హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్మికుల హక్కులను హరించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.

**జైల్‌భరోను విజయవంతం చేయాలి**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై నిర్వహించే ఈ పోరాటాన్ని విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ఐక్యతను చాటిచెప్పాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**నాయకుల పాల్గొనడం**

ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వెంకట్ గౌడ్, మోతిరామ్ దొడ్లే, మోహన్, దశరథ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్త నరసింహులు, వెంకటి, భాస్కర్, సీఐటీయూ నాయకులు ముధం అరుణ్, రాజనర్సు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో తల్లి పాల వారోత్సవాలు

**తల్లి పాలతోనే శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం**
**తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, విద్యార్థులకు అవగాహన**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 09ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లి పాల ప్రాముఖ్యతను ప్రతి తల్లికి తెలియజేయడంతో పాటు, శిశువులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించేందుకు తల్లిపాలను తప్పనిసరిగా అందించాల్సిన అవసరంపై ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తల్లి పాలు శిశువులకు ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ ఆహారమని, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయని అంగన్వాడీ సిబ్బంది వివరించారు. శిశువు పుట్టిన అనంతరం తల్లిపాలను అందించడం వల్ల చిన్నారులకు అవసరమైన పోషకాలు లభించడంతో పాటు, వివిధ అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తొలి దశ నుంచే తగిన పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

**తల్లిపాలపై విస్తృత అవగాహన**

తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు, విద్యార్థులకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. తల్లులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, శిశువుల పోషణ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిబ్బంది తెలిపారు. తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు.

**ఆరోగ్యకరమైన తరానికి పునాది**

శిశువుల తొలి దశలో అందించే పోషకాహారం వారి భవిష్యత్ ఎదుగుదలకు పునాదిగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని తమ పిల్లలకు తగిన విధంగా తల్లిపాలను అందించాలని సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి తల్లికి సరైన అవగాహన కల్పించడమే తల్లి పాల వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు, చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్ల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృపారాణి, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు కొత్త కల్పన, సిద్ధం సావిత్రి పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని తల్లులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సిబ్బంది సూచించారు. తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తల్లి పాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుల పెంపకానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి





**గాంధారి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆదివాసీ నాయకుడు కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా యువత ఆదివాసీ సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షిస్తూ సమాజ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం అధ్యక్షుడు మన్నె పెద్ద రాములు, ఉపాధ్యక్షుడు నరేష్ మన్నెపు, మండల అధ్యక్షుడు మన్యపు శేఖర్‌తో పాటు గ్రామ పెద్దలు, ఆదివాసీ నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అమ్మవారికి దర్శనం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బోనాల పండుగ ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు జాజాల సురేందర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి దీవెనలు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో విరసిల్లాలని శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాట్ల నర్సయ్య సేవలు వెలకట్టలేనివి

-- విగ్రహం, పుస్తకావిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** బహుముఖ ప్రజ్ఞాశాలి చాట్ల నర్సయ్య చరిత్ర పరిశోధకుడిగా కళాకారుడిగా రంగస్థల నటుడిగా కవి రచయితగా గొప్ప పేరును సంపాదించిన చాట్ల నర్సయ్య జీవితంలో ఎంత కష్టపడ్డాడని బహుముఖ ప్రజ్ఞను ప్రతి అంకంలో తెలియజేశాడని అధ్యాపకుడిగా ఎంతోమంది శిష్యులను మేటి పౌరులుగా తయారు చేశాడని సాహితీ రంగంలో ఎనలేని సేవను అందించాడని పరిశోధనలను చేసి కామారెడ్డి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చాడని చాట్ల నర్సయ్య వారసులు చాట్ల నర్సయ్యను స్మరించుకుంటూ పాలరాతి విగ్రహాన్ని నిర్మించడం సముచితంగా ఉన్నదని భవిష్యత్తు తరాలకు ఈ రచయిత జ్ఞాపకం ఎల్లప్పుడూ ఉంటుందని తెలంగాణ రచయితల వేదిక సభ్యుడిగా చేసిన సేవ ఎంతో గొప్పదని తేరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. ఆదివారం పోసాని పేట లో నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమము మరియు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాట్ల నరసయ్య చేసిన సేవలను పలువురు కొనియాడారు. సాహితీ సేవను స్మరించుకున్నారు చాట్ల నర్సయ్య లేకపోవడం సాహితీ రంగానికి తీరని లోటని కవులు సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్ డాక్టర్ జి.లచ్చయ్య, గంగా ప్రసాద్, పీతాంబర్, నాగభూషణం, సుప్పని సత్యనారాయణ, సిహెచ్ ప్రకాష్,చాట్ల నర్సయ్య, బంధువులు సాహితీ అభిమానులు కవులు రచయితలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ల ఉపాధ్యక్షులుగా మార రమేష్ రెడ్డి నియామకం

**--తిర్మన్ పల్లి ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి జిల్లా సీనియర్ ఉపాధ్యక్షులుగా నియామకం**



**సదాశివనగర్, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. కామారెడ్డి జిల్లా సీనియర్ ఉపాధ్యక్షులు గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్. ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించగా సీనియర్ ఉపాధ్యక్షులుగా మార రమేష్ రెడ్డి. నియామకమయ్యారు. ఎన్నికైన రమేష్ రెడ్డి మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు కామారెడ్డి జిల్లా తరఫున సదాశివనగర్ మండల తరపున ఎల్లవేళలా కమిటీకి రుణపడి ప్రజలకు సేవ కార్యక్రమాలు చేపడుతానన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ అధ్యక్షతన బాన్సువాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భారత జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం 1960 ఆగస్టు 9న ప్రారంభమైన యువజన కాంగ్రెస్ నేడు దేశంలోని కోట్లాది యువతకు ఒక స్ఫూర్తి.యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం పేపర్ లీక్ లు,ధరల పెరుగుదల, రైతు కష్టాలు ఈ అన్ని సమస్యలపై యువజన కాంగ్రెస్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ ఉన్నది.స్వర్గీయ ఇందిరా గాంధీ, స్వర్గీయ రాజీవ్ గాంధీ చూపిన బాటలో రాహుల్ గాంధీ ఆశయాలతో ముందుకు వెళుతున్నాం.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బాన్సువాడ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నాందేవ్, బాన్సువాడ మండల తడ్కోల్ గ్రామ సర్పంచ్ అందే రమేష్, బాన్సువాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గౌస్ సుల్తానా,బొంగు ఉల్లవ్వ, గంగారాం,యువ నాయకులు సయ్యద్ ఇలియాస్,భూపతి, నోమన్, తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# గర్గుల్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం





**శ్రీ కాలభైరవ స్వామి దర్శనానికి ఉపాధ్యాయ సంఘాల నేతల పాదయాత్ర**

**టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాదయాత్ర**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 09 ప్రజా జ్యోతి** శ్రీ కాలభైరవ స్వామి దర్శనం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు కలిసి చేపట్టిన పాదయాత్ర భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డితో పాటు వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, నాయకులు, ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనం కోసం పాదయాత్రగా బయలుదేరిన వారు మార్గమధ్యంలో కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చేరుకున్నారు.

గర్గుల్ గ్రామానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేరుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామానికి విచ్చేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులను సర్పంచ్ సాదరంగా ఆహ్వానించి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ కాలభైరవ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

భక్తిశ్రద్ధలతో పాదయాత్ర

శ్రీ కాలభైరవ స్వామి దర్శనాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేపట్టిన పాదయాత్ర ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సమష్టిగా పాదయాత్రలో పాల్గొని స్వామివారి దర్శనానికి తరలివెళ్లారు. పాదయాత్ర సందర్భంగా మార్గమధ్యంలోని గ్రామాల వద్ద స్థానికులు, ఉపాధ్యాయులు, అభిమానులు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు. గర్గుల్ గ్రామానికి చేరుకున్న సమయంలో కూడా గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది.

**ఉపాధ్యాయుల సమస్యలపై సంఘాల పోరాటం**

ఉపాధ్యాయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయ సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం సంఘటితంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

శ్రీ కాలభైరవ స్వామి దర్శనం కోసం చేపట్టిన ఈ పాదయాత్రలో వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. భక్తిశ్రద్ధలతో పాదయాత్ర కొనసాగిస్తూ స్వామివారి దర్శనానికి తరలివెళ్లారు.

సర్పంచ్‌కు అభినందనలు

గర్గుల్ గ్రామంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఘన స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు గ్రామానికి వచ్చే ప్రముఖులను ఆత్మీయంగా స్వాగతించడం గ్రామ సంప్రదాయాలకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాస్ రెడ్డి, టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి తదితరులు పాదయాత్రను కొనసాగిస్తూ శ్రీ కాలభైరవ స్వామి దర్శనానికి బయలుదేరారు.

# పీఏసీఎస్ డైరెక్టర్‌గా కనుకంటి చిన్న సాయిలు ఎన్నిక

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన ఇస్రోజీవాడి పి ఏ సి ఎస్ డైరెక్టర్ చిన్న సాయిలు**

**నూతన డైరెక్టర్‌కు ఘన సన్మానం..**

**అభినందనలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కనుకంటి చిన్న సాయిలు నూతనంగా పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌కు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలును షబ్బీర్ అలీ అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. సహకార రంగంలో పీఏసీఎస్‌లకు ఎంతో కీలకమైన పాత్ర ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన సేవలు అందించడంలో సహకార సంఘాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ పీఏసీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

పీఏసీఎస్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కనుకంటి చిన్న సాయిలు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందే సేవలు, రుణాలు, ఎరువులు, వ్యవసాయానికి సంబంధించిన ఇతర సౌకర్యాలు సకాలంలో అందేలా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

చిన్న సాయిలుకు ఘన సన్మానం

ఇదిలా ఉండగా ఇస్రోజీవాడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామానికి చెందిన వ్యక్తి పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నిక కావడం పట్ల నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చిన్న సాయిలు పార్టీ కోసం ఎంతోకాలంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, ఆయనకు పీఏసీఎస్ డైరెక్టర్ పదవి దక్కడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం**

చిన్న సాయిలు పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నిక కావడంతో ఇస్రోజీవాడి గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సహకార రంగం బలోపేతం వంటి అంశాల్లో నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. గ్రామంలోని రైతులకు పీఏసీఎస్ ద్వారా మరింత మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై కూడా నాయకులు చర్చించినట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, చెట్టుకూరి అశోక్, డీకే స్వామి, దుబ్బాక సంతోష్, కడరీ మల్లేష్, మహిపాల్, నవీన్, స్వామి తదితరులతో పాటు ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, పీఏసీఎస్‌కు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. నూతనంగా పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన కనుకంటి చిన్న సాయిలుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సహకార సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని చిన్న సాయిలు తెలిపారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..311 మందిపై కేసులు

**సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్ జి నరేందర్**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్,జి నర్ణటందర తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 311 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 238 ద్విచక్ర వాహనదారులు, 16 ఆటోలు, 56 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---255 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం



జీ/100 ఎంఎల్ మధ్య, -38 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -18 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (03.08.2026 -- 08.08.2026) లో283 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 01 మందికి జరిమానా, జైలు శిక్ష, 11 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 271 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు

# పీఏసీఎస్ డైరెక్టర్ గూడెం శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

**ఉగ్రవాయిలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం**

**గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం..**

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**

**రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకుల ఆకాంక్ష**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 09ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఉగ్రవాయి కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు.

**బాధ్యతలు పెరిగాయి..**

**అభినందనలు వెల్లువ**

గూడెం శ్రీనివాస్ రెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల ఉగ్రవాయి గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి సహకార సంఘం డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు అందించడంలో పీఏసీఎస్‌లు ముఖ్యమైన వేదికలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకార సంఘాల సేవలు మరింత మెరుగుపడేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరారు. పంటల సాగు సమయంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడటంతో పాటు, పీఏసీఎస్ ద్వారా అందుతున్న సేవలను రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు. రైతులకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నాయకుల అభినందనలు**

గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గూడెం శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఆయన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. గ్రామంలోని రైతులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామాభివృద్ధిలో కూడా తన వంతు పాత్ర పోషించాలని నాయకులు కోరారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకత్వం ద్వారా గ్రామానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

**సన్మానానికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి**

సన్మానం అనంతరం పీఏసీఎస్ డైరెక్టర్ గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనను సన్మానించి అభినందించిన ఉగ్రవాయి కాంగ్రెస్ కమిటీ సభ్యులకు, గ్రామ సర్పంచ్‌కు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని అన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. ముఖ్యంగా రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యల కోసం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు సాగుతానన్నారు.

**ఘనంగా జరిగిన సన్మాన కార్యక్రమం**

సన్మాన కార్యక్రమం సందర్భంగా గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ కమిటీ సభ్యులు, నాయకులు గూడెం శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, గ్రామాభివృద్ధి తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ఈ కార్యక్రమంలో ఉగ్రవాయి కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు నాయకులు, యువజన నాయకులు, గ్రామ ప్రముఖులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొని గూడెం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణఆడపడుచులందరికీప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు మోగింది.. ఊరు ఊగింది!

**కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..**
**సరికొత్త డప్పుల విన్యాసాలతో ఊరంతా ఉత్సాహం**
**కొత్త కుండల్లో బోనాలు.. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళల సందడి?**
**అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు..**
**గ్రామ సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు**





**మొయినాబాద్ :** మొయినాబాద్ :మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహిళలు కొత్త కుండల్లో బోనాలను తయారు చేసి, పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి సాంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. బోనాల వేడుకల్లో సరికొత్త డప్పులతో కళాకారులు చేసిన వినూత్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల దరువులకు అనుగుణంగా కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా తిలకించారు. డప్పుల మోతతో కేతిరెడ్డిపల్లి వీధులు మార్మోగగా, యువత, మహిళలు, చిన్నారులు కేరింతలతో వేడుకల్లో సందడి చేశారు.

అమ్మవారి వేషధారణలో కళాకారులు చేసిన ప్రదర్శనలు, శివసత్తుల పూనకాలు, సంప్రదాయ విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో గ్రామమంతా భక్తి, ఆనందోత్సాహాలతో ప్రత్యేక పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక సందడితో ఘనంగా సాగాయి. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# తలకొండపల్లిలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**తలకొండపల్లి,** : దేశానికి యువతే భావిభారత నిర్మాతలని,యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందని తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ స్థాపించి 65 ఏళ్లు పూర్తయిన సందర్భంగా యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ విలువలను,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు యువత ముందుండాలని,ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మహేందర్,గణేష్,గట్టుప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గౌడ్,నవీన్ గౌడ్,రాంపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,శివ,సురేష్,గణేష్,పురుషోత్తం,సుదర్శన్,సురేష్,ఆంజనేయులు, కుమార్,జగదీష్,మహేష్,సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలు

**పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు**
**బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగా వైభవంగా ఘనంగా నిర్వహించుకుందాం**
**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడిగాంధీ**





**శేరిలింగంపల్లి,** ): తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ లో గల శ్రీ తుల్జాభవాని అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో ఈవో సత్య చంద్రారెడ్డి,ఆలయ చైర్మన్ బికే రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,తాజా మాజీ కార్పొరేటర్లకు , నాయకులకు, కార్యకర్తలు,పాత్రికేయ మిత్రులకు, మహిళ సోదరీమణులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు బోనాల పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,అమ్మ వారి కృప ప్రజలందరి పై ఉంటుంది అని, అమ్మవారి ఆశీస్సులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవడానికి నిధులు మంజూరి చేయడం చాలా సంతోషకరమైన విషయం అని పిఎసి చైర్మన్ గాంధీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సు తో ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరి చేయడం జరిగినది అని,మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల 92 దేవాలయాలకు గాను రూ. 30,71,000/- రూపాయలు మంజూరి అయినవి అని, ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని,పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత,ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లను సమన్వయంతో అమలు చేయడం జరుగుతుంది అని, మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ప్రతి భక్తుడు అమ్మవారి ఆశీస్సులతో ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను జరుపుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని,అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రశాంత వాతావరణంలో బోనాలు నిర్వహించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు,కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**మైలార్దేవుపల్లి,కాటేదాన్, శంషాబాద్ లో ఘనంగా బోనాల వేడుకలు**
**పలు ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ :** అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని, కాటేదాన్, బుద్వేలు, మదుబన్ కాలనీ, పద్మశాలిపురం,శంషాబాద్ మండలంలో పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు బోనాల పండుగని అతిపెద్ద పండుగ అన్నారు. ఉదయాన్నే మహిళలు ఎంతో పవిత్రంగా బోనాన్ని పూజించే అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. ఇలాంటి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చన కాలనీలో ఘనంగా ఆషాఢమాస బోనాలు



**మేడ్చల్ :** ఆషాఢ బోనాల సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ – పూడూరు డివిజన్‌లో గల కిష్టాపూర్ అర్చన కాలనీలో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఉదయం ఘటమును ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం కాలనీ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నల్లపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**మణికొండ లోని వెంకటేశ్వర కాలనీలో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**రాజేంద్రనగర్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలోని నెక్నంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని మైసమ్మ గుడి వద్ద బోనాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారికి ప్రార్థనలు చేసినట్లు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నెక్నంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, వేణు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ బోనాల వేడుకల్లో పాల్గొన్న మల్ రెడ్డి రంగారెడ్డి...

**మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్న ఎమ్మెల్యే...**
**గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం...**





**ఇబ్రహీంపట్నం :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరిగిన మహంకాళీ బోనాల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా... ఎమ్మెల్యే రాకతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మల్ రెడ్డి రంగారెడ్డికి ఘనస్వాగతం పలికారు. బీరప్ప స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్తులు బోనాల వేడుకకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం....రాయపోల్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కు చెందిన రూ.20లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే, హెచ్ఎండీఏ నిధులు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం అభివృద్ధిలో పోటీపడేలా నిధుల కేటాయింపు చేస్తున్నట్లు మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎంసి వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## గల్ఫ్ పరిణామాలు కీలకం.. మార్కెట్ పల్స్




దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గినట్టే తగ్గి పెరుగుతున్నా యి. ఈ క్రమంలోనే పడుతూ.. లేస్తూ.. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 404.53 పాయింట్లు లేదా 0.51 శాతం పెరిగి 78,499.17 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 187.05 పాయింట్లు లేదా 0.76 శాతం అందుకొని 24,570.65 దగ్గర స్థిరపడింది. ఈ నేపథ్యంలో హొర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రవాణా, అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఈ వారం కీలకమని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అలాగే ఏప్రిల్-జూన్ ఆర్థిక ఫలితాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం సైతం ప్రధానమే. కాగా, బ్యాంకింగ్, ఆటో, ఆయిల్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్‌కు అవకాశాలున్నాయని చెప్పవచ్చు. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,200 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,700-24,900 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చనీ చెప్తున్నారు.

**గమనిక..**


స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న వివరాలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## మారుతున్న జాబ్ మార్కెట్.. వాళ్లకే ఉద్యోగాలు!

ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో ఊహకందని మార్పులు జరుగుతున్నాయి. కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. ఏఐ.. ఆటోమేషన్ వల్ల చాలా పనులు సులభంగా మారుతున్నాయి. కాబట్టి.. భవిష్యత్తులో ఉద్యోగం పొందడానికి కేవలం అనుభవం మాత్రమే సరిపోదు. కొత్త విషయాలను త్వరగా నేర్చుకునే సామర్థ్యం కూడా చాలా ముఖ్యం. ఎక్కువ అనుభవం ఉన్న వ్యక్తి కంటే.. కొత్త విషయాలను త్వరగా నేర్చుకునే వ్యక్తులకే ఎక్కువ ఉద్యోగావకాశాలు లభిస్తాయని విద్యావేత్త, రచయిత ప్రశాంత్ కిరాడ్ పేర్కొన్నారు. దీనికి కారణం.. స్కిల్స్ ఎప్పటికప్పుడు మారుతుండటమే అని వెల్లడించారు. కాబట్టి ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం చాలా అవసరం అని ఆయన అన్నారు. ఉద్యోగ ప్రపంచంలో మనగలగాలంటే.. ఏ స్కిల్స్ నేర్చుకోవాలి? అని మాత్రమే కాకుండా.. అవసరం వచ్చినప్పుడు కొత్త స్కిల్ ఎంత వేగంగా నేర్చుకోగలను అనే విషయాన్ని కూడా తప్పకుండా ఆలోచించాలి. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.. కొత్త స్కిల్ నేర్చుకున్న వెంటనే రిజల్ట్స్ రావాలని ఆశించకూడదు. కనీసం 90 రోజుల పాటు ప్రతిరోజూ ఫోకస్ పెట్టి ప్రాక్టీస్ చేసి, ఆ తర్వాత అది మనకు ఉపయోగపడుతుందా లేదా అని నిర్ణయించుకోవాలి. ప్రపంచం మారుతున్నప్పుడు.. మనం కూడా మారాలి.

## మదుపరి చనిపోతే మ్యూచువల్ ఫండ్స్ క్లెయిమ్ ఎలా..

# సెబీ కొత్త నిబంధనల్లో ఏముంది?



కుటుంబంలో ఒకరు చనిపోతే ఆ బాధ అంతాఇంతా కాదు. అలాంటి సమయంలో కుటుంబ శ్రేయస్సు కోసం వారు పెట్టిన పెట్టుబడుల కోసం మిగతా సభ్యులు నానా ఇబ్బందులు పడాల్సివస్తే మరింత కుంగుబాటు తప్పదు ఎవ్వరికైనా. అయినప్పటికీ చాలా కుటుంబాలు ఇప్పుడు ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నాయంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మదుపరి మరణానంతరం వారి కుటుంబ సభ్యులు.. రకరకాల పత్రాలను సమర్పించాల్సి వస్తున్నది మరి. ఈ క్రమంలో పేర్లలో తప్పులు, చిరునామాలో అభ్యంతరాలు, సంతకాలు సరిపోవడం లేదని.. ఇలా ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ)కు పలు సూచనలు చేసింది. మ్యూచువల్ ఫండ్ సంస్థల బదిలీ ప్రక్రియకు సాయం చేయాలని, అవసరమైన న్యాయ సంబంధిత పరిశీలనలు చేస్తూనే అసలైన క్లెయిమ్‌ల పరిష్కారానికి కృషి చేయాలంటూ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను సవరించింది. అసలు ఇందులో ఏం మారింది? మ్యూచువల్ ఫండ్ యూనిట్లను ఎవరు క్లెయిమ్ చేసుకోవచ్చు? ఏమేం డాక్యుమెంట్స్ అవసరం అవుతాయి? ప్రతీ మదుపరి తెలుసుకోవాల్సింది ఏమిటో ఒక్కసారి చూద్దాం.

**గుర్తుంచుకోండి**

మ్యుచువల్ ఫండ్ యూనిట్లను ఇద్దరు మదుపర్లు కలిసి నిర్వహిస్తున్నట్లైతే.. చనిపోయిన మదుపరి పేరును తొలగించాలని జీవించి ఉన్న మదుపరి కోరవచ్చు. లేదా సదరు యూనిట్ల బదిలీకి విజ్ఞప్తి చేయవచ్చు. నిబంధనలకు లోబడి ప్రక్రియ మొదలవుతుంది.

ఒకవేళ చనిపోయిన మదుపరే మొత్తం మ్యూచువల్ ఫండ్ యూనిట్లకు యజమానైతే.. రికార్డుల్లో నామినీ పేరుంటే ఆ హక్కులను నామినీ పొందవచ్చు. నామినీ లేకపోతే లీగల్ వారసులకు చెందుతుంది. ఇందుకు మరింత డాక్యుమెంటేషన్ అవసరం ఉంటుంది.

నామినీ ఉన్నట్లైతే డెత్ సర్టిఫికెట్, పాన్ కార్డ్, కేవైసీ డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్ ప్రూఫ్‌లు మ్యూచువల్ ఫండ్ యూనిట్ల బదిలీ విజ్ఞప్తికి అవసరమవుతాయి. నామినీ లేకపోతే వారసత్వ ధ్రువీకరణ, కోర్ట్ ఆర్డర్, వారసుల నుంచి ఎన్‌వోసీ తదితర సంబంధిత లీగల్ డాక్యుమెంట్లు అవసరం.

కొన్ని కేసుల్లో నామినీ ఉన్నా వారసుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతుంటాయి. అప్పుడు మదుపరి వీలునామా కీలకం అవుతుంది. లేకపోతే న్యాయపరమైన చిక్కులు తప్పవు.

కేవైసీ వివరాలు గడువు మీరినా, బ్యాంక్, పాన్, మ్యూచువల్ ఫండ్ ఫోలియోల్లో పెద్ద తేడాలున్నా, వారసుల మధ్య వివాదాలున్నా క్లెయిమ్ పరిష్కారానికి సమయం పట్టవచ్చు. ఇలాంటి కేసుల్లో సెబీ కొత్త నిబంధనలూ పనిచేయవని మరువద్దు. అన్నీ సరిగ్గా ఉండి, ఆలస్యమవుతున్నప్పుడే సెబీ నూతన నిబంధనల ప్రకారం ప్రక్రియ వేగవంతం కాగలదు.

**సెబీ ఏం మార్చింది?**

డాక్యుమెంటేషన్‌లోగల చిన్నచిన్న వ్యత్యాసాలతో క్లెయిమ్ విజ్ఞప్తిని ఆపరాదు. మునుపు మ్యూచువల్ ఫండ్ ఫోలియో.. క్లెయిమ్ చేసినవారి తాజా కేవైసీ రికార్డుతో సరిపోకపోతే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు క్లెయిమ్ పరిష్కారానికి తరచూ అఫిడవిట్లు, ఇతర డిక్లరేషన్లు కోరేవి. కొత్త రూల్స్‌తో అనవసరపు పేపర్ వర్క్ తగ్గిపోగలదు. మదుపరి పేర్లు, సంతకాల్లో వ్యత్యాసాల విషయంలోనూ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు సెబీ కొత్త సూచనలు చేసింది. ఆధార్, పాస్‌పోర్టుల ఆధారంగా గుర్తించుకోవచ్చున్నది. అలాగే స్టాండర్డ్ వెరిఫికేషన్ ప్రొసీజర్లను రిజిస్ట్రార్స్, ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ల ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులకు యాంఫీ శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.

## ప్రీస్కూల్ ఫీజు రూ.9 లక్షలు!.. ఎక్కడంటే?

ఈ రోజుల్లో స్కూల్ ఫీజులు ఎక్కువగా ఉంటాయని చాలామందికి తెలుసు. కానీ ప్రీస్కూల్ ఫీజు రూ.9 లక్షలు ఉంటుందంటే.. వినడానికి చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది. కానీ ఇది నిజం. దీనికి సంబంధించిన ఒక వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరిన్ని వివరాలు ఈ కథనంలో చూసేద్దాం. అమెరికాలో పిల్లల ప్రీస్కూల్ చదువుకు ఎంత ఖర్చువుతుందో.. తెలిపిన ఓ భారతీయ మహిళ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అమెరికాలోని కనెక్టికట్‌లో నివసిస్తున్న భారతీయ కంటెంట్ క్రియేటర్ సోనల్ చౌదరి.. తన రెండేళ్ల కుమార్తె బానీ కోసం ఓ ప్రైవేట్ ప్రీస్కూల్‌ను సందర్శించారు.

అక్కడ పిల్లలకు ఎలాంటి విద్య అందిస్తారు?, ఫీజు ఎంత ఉంటుంది? అనే విషయాలను ఆమె తెలుసుకున్నారు. ఈ ప్రీస్కూల్‌లో కేవలం ఎనిమిది మంది పిల్లలకు ఇద్దరు టీచర్లు ఉంటారని సిబ్బంది తెలిపారు. పిల్లలకు పాటలు, యోగా, క్రియేటివ్ యాక్టివిటీస్, ఆటలతో పాటు వయసుకు తగ్గట్టుగా నేర్చుకునే కార్యక్రమాలు నిర్వహిస్తారని వెల్లడించారు.

అయితే.. ఫీజు గురించి తెలుసుకున్నప్పుడు సోనల్‌కు అసలు షాక్ తగిలింది. వారానికి రెండు రోజులు ప్రీస్కూల్‌కు పంపిస్తే ఏడాదికి సుమారు రూ.4 లక్షలు ఖర్చవుతుందట. అదే వారానికి ఐదు రోజులు పంపిస్తే ఏడాదికి దాదాపు రూ.9 లక్షలు చెల్లించాలి. అంటే ప్రీస్కూల్ పీజుతో.. మన దేశంలో కొత్త మారుతి బ్రెజ్జా కారు కొనుగోలు చేయొచ్చన్నమాట. ఇక్కడ తరగతులు సెప్టెంబర్ నుంచి జూన్ చివరి వరకు కొనసాగుతాయి. ఉదయం 8.45 గంటలకు ప్రారంభమై 11.45 గంటలకు ముగుస్తాయి. అంటే రోజుకు మూడు గంటల క్లాసులకే ఇంత భారీ మొత్తంలో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అయితే.. ఫీజు ఎక్కువగా ఉన్నప్పటికీ.. పిల్లలపై చూపించే వ్యక్తిగత శ్రద్ధ, తక్కువ మంది పిల్లలతో తరగతులు నిర్వహించడం, ప్రత్యేకమైన యాక్టివిటీస్ వంటి సౌకర్యాలను చూసిన తర్వాత ఆ ఫీజు ఎందుకు ఎక్కువగా ఉందో అర్థమైందని సోనల్ చెప్పారు. అమెరికాలో కిండర్‌గార్టెన్ నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య సాధారణంగా ఉచితంగా ఉంటుందని సోనల్ పేర్కొన్నారు. దీంతో ప్రైవేట్ ప్రీస్కూల్ విద్య అమెరికా తల్లిదండ్రులకు పెద్ద ఖర్చుగా మారుతోందని తెలిపారు.

## రాణించిన జైస్వాల్.. సిరాజ్ మెరుపులు..

# టీమిండియా గెలుపు

శ్రీలంక క్రికెట్ ఎలెవెన్‌తో జరిగిన మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. 207 పరుగుల లక్ష్యాన్ని భారత్ 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన యశస్వి జైస్వాల్ (61 రిటైర్ట్ హర్ట్) మెరుపు అర్ధ సెంచరీ చేసి భారత గెలుపుకు గట్టి పునాది వేశాడు. గాయం కారణంగా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక ఇన్నింగ్స్ (44) ఆడాడు. ఆఖర్లో సిరాజ్ సిక్సర్లతో (32 నాటౌట్; ఫోర్, 4 సిక్సర్లు) విరుచుకుపడి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.

**టార్గెట్ 207**

లంక ఎలెవెన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసి, టీమిండియా ముందు 207 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. నిషాన్ మధుష్క (63 రిటైర్డ్ హర్ట్) అర్ధ సెంచరీతో రాణించగా.. అంజల బండార (35), నిపున్ ధనంజయ (46) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, రవీంద్ర జడేజా తలో 2 వికెట్లు తీయగా.. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో వికెట్ ద?క్కించుకున్నారు.

**పడిక్కల్ అజేయ శతకం**

భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 357 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. దేవదత్ పడిక్కల్ (142 నాటౌట్) అజేయ సెంచరీతో సత్తా చాటాడు. రవీంద్ర జడేజా (63 రిటైర్డ్ హర్ట్) అర్ధ సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్ (40), మానవ్ సుతార్ (41), గుర్నూర్ బ్రార్ (36 నాటౌట్), సరాన్ష్ జైన్ (22 రిటైర్డ్ హర్ట్) ఓ మోస్తరు స్కోర్లతో పర్వాలేదనిపించారు. లంక బౌలర్లలో





అసంక మనోజ్, రమేశ్ మెండిస్ తలో 2 వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువంత చెరో వికెట్ దక్కించు కున్నారు. దీనికి ముందు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. నిషాన్ మధుష్క (66), రవిందు రషాంత (71), సోనల్ దినుష (52) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్ తలో 2 వికెట్లు తీయగా.. బ్రార్ చెరో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ మ్యాచ్ తర్వాత భారత జట్టు శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్ గాలే వేదికగా ఆగస్ట్ 15 నుంచి మొదలుకానుంది. రెండో టెస్ట్ కొలంబో వేదికగా ఆగస్ట్ 23న ప్రారంభం కానుంది.

## బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి.. కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ..!



భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేసిన బంగ్లాదేశ్(దీుఅస్త్రశ్రీుఎవంష్ట్ర)తో వన్డే సిరీస్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ఆగస్టులోనే టీమిండియా బంగ్లా పర్యటనకు వెళ్లాలి. కానీ, ఇప్పటివరకూ బీసీసీఐ(దీజజ×) నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇరుదేశాల బోర్డుల మధ్య సఖ్యత లేకపోవడం, భద్రతపరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం అనుమతి కోరనుంది బీసీసీఐ. బంగ్లాదేశ్ పర్యటన విషయంలో భారత బోర్డు సొంతంగా నిర్ణయం తీసుకోలేదని ఇండియా టుడేతో బీసీసీఐ ప్రతినిధులు చెప్పారు. బంగ్లాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణకు సిద్ధంగా ఉన్నందున కేంద్రం అనుమతి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది 'బంగ్లాదేశ్ పర్యటన విషయంలో మేము కేంద్రం అనుమతి తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం ప్రకటిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు మేముగా ఏ నిర్ణయం తీసుకోలేం. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌కు టీమిండియాను పంపాలా? వద్దా? అనేదానిపై ఏమీ ఆలోచించలేదు. అయితే.. త్వరలోనే ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. సిరీస్ విషయమై బంగ్లా బోర్డు మాకు లేఖ రాసింది. ఇప్పటికైతే ఇరుదేశాల బోర్డులు నిత్యం టచ్‌లోనే ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# స్పోర్ట్స్

## టీమిండియాతో మరిన్ని సిరీస్‌లు.. ఈసీబీ కీలక ప్రకటన

ట్రై-సిరీస్‌లకు మళ్లీ తెరతీసే యోచన

భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ప్రాధాన్యం

భారత క్రికెట్‌కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (జుజదీ) భావిస్తోంది. టీమిండియాతో మరిన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఈసీబీ ఆసక్తి చూపుతోంది. ముఖ్యంగా వన్డేల్లో మూడు దేశాల ట్రై-సిరీస్‌లను తిరిగి తీసుకురావాలని యోచిస్తోంది. అలాగే భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఈసీబీ సీఈఓ రిచర్డ్ గౌల్డ్ వెల్లడించారు.

**12-18 నెలల్లో ట్రై-సిరీస్‌లు..?**

వన్డే క్రికెట్‌లో మూడు దేశాల ట్రై-సిరీస్‌లను తిరిగి ప్రవేశపెట్టే దిశగా చర్చలు జరుగుతున్నాయని రిచర్డ్ గౌల్డ్ తెలిపారు. వచ్చే 12 నుంచి 18 నెలల్లో కొన్ని ట్రై-సిరీస్‌లు నిర్వహించే అంశంపై ఇప్పటికే ప్రణాళికలు రూపొందుతున్నాయని ఆయన వెల్లడించారు. భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రై-సిరీస్‌లను తిరిగి తీసుకురావాలని గతంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఈసీబీ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో ట్రై-సిరీస్‌లు సాధారణంగా ఉండేవి. అయితే గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు, ఐసీసీ టోర్నీలకే ఎక్కువ ప్రాధాన్యం లభించడంతో మూడు దేశాల సిరీస్‌లు దాదాపుగా కనుమరుగయ్యాయి.

భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య చివరి ప్రధాన పురుషుల వన్డే ట్రై-సిరీస్ 2015లో జరిగింది. ఆ టోర్నీలో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది.

**భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ప్రాధాన్యం**

వన్డేలతో పాటు టెస్టు క్రికెట్‌పైనా ఈసీబీ ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్, ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌లను ఇంగ్లండ్ క్రికెట్‌లో అత్యున్నత స్థాయి పోటీగా రిచర్డ్ గౌల్డ్ అభివర్ణించారు. భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లు ఆడేందుకు ఈసీబీ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో దక్షిణాఫ్రికాతో కూడా ఇలాంటి సుదీర్ఘ టెస్టు సిరీస్‌లు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఐదు టెస్టుల సిరీస్ వల్ల ఇరు జట్లకు పుంజుకునే అవకాశం లభించడంతో పాటు, ఆటగాళ్ల సామర్థ్యానికి అసలైన పరీక్ష ఎదురవుతుంది. ఫ్రాంచైజీ టీ20 లీగ్‌ల ప్రభావం పెరుగుతున్న సమయంలో టెస్టు క్రికెట్‌కు ఇలాంటి సుదీర్ఘ సిరీస్‌లు మరింత ప్రాధాన్యం కలిగిస్తాయని ఈసీబీ భావిస్తోంది.

**మళ్లీ వన్డేల వైపు ఎందుకు..?**

ప్రస్తుతం టెస్టు, టీ20 క్రికెట్ మధ్య వన్డే ఫార్మాట్ తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పోరాడుతోంది. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లకు పెద్ద టోర్నీలతో పోలిస్తే అంతగా ఆదరణ లభించడం లేదు. అయితే వన్డేలకు ఇప్పటికీ ప్రత్యేక ఆకర్షణ ఉంది. టీ20లకు దూరమైన పలువురు స్టార్ ఆటగాళ్లు వన్డేల్లో కొనసాగుతున్నారు. అందువల్ల టెస్టు క్రికెట్, ఫ్రాంచైజీ టీ20ల మధ్య వన్డేలు ఒక కీలకమైన వారధిగా మారే అవకాశం ఉంది. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి జట్లు పాల్గొనే వన్డే ట్రై-సిరీస్‌లకు భారీ ప్రేక్షకాదరణ లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా ద్వైపాక్షిక సిరీస్‌లకు భిన్నంగా ట్రై-సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌కు పాయింట్ల పట్టిక పరంగా ప్రాధాన్యం ఉంటుంది.

# అప్పుడు కలవనివ్వలేదు.. ఇప్పుడు అదే హీరోతో!



మలయాళ నటి మమితా బైజు ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉంది. ప్రేమలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. 'డ్యూడ్' 'జన నాయకన్' చిత్రాలతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. సూర్యతో కలిసి 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ఈ శు క్రవారం(ఆగస్టు 14) ప్రేక్షకులను పలకరించనుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కేరళలో శనివారం జరిగింది. ఇందులో మాట్లాడిన మమిత తన చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తుచేసుకుంది. '2015లో సూర్య ఓ కార్యక్రమం కోసం కొచ్చి వచ్చారు. అప్పుడు నేను ఎనిమిది, మా అన్నయ్య ఇంటర్ చదువుతున్నాం. సూర్యని చూసేందుకు అన్నయ్య తన స్నేహితులతో కలిసి కొచ్చి వెళ్లాడు. నేనూ వెళ్తానంటే మా తల్లిదండ్రులు పంపించలేదు. అన్నయ్య సూర్యతో ఫొటో దిగి చూపించాడు. నేను చాలా బాధపడ్డాను. ఇప్పుడు అదే హీరోతో కలిసి నటించే అవకాశం దక్కింది. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూర్యతో కలిసి ఒకే వేదికపై నిలబడటం అదృష్టంగా భావిస్తున్నాను' అని మమిత చెప్పుకొచ్చింది. అభిమానిగా సూర్యని చూడాలనుకున్న తనకు.. ఇప్పుడు ఆయన సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప ఆశీర్వాదమని పేర్కొంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 45 ఏళ్ల వ్యక్తి 20 ఏళ్ల అమ్మాయితో ప్రేమలో పడటం అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించారు. ఇందులో రవీనా టాండన్, రాధికా శరత్‌కుమార్, నాజర్ తదితరులు కీలక పాత్రలు చేశారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందించాడు.

# పోలీసులు నన్ను పువ్వుల్లో పెట్టుకుని తీసుకొచ్చారు



ప్రస్తుతం 'రాకా' సినిమాతో బిజీగా ఉన్న అల్లు అర్జున్.. వైజాగ్?లో కనిపించాడు. తన 'ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్‌ని ఘనంగా ప్రారంభించాడు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఇలా ఓ మల్టీప్లెక్స్ ఉండగా.. ఇప్పుడు విశాఖపట్నంలోనూ లాంచ్ చేశాడు. ఈ సందర్భంగా బన్నీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు వైజాగ్ రోడ్డుపై అస్సలు నడవలేకపోతున్నానని చెప్పుకొచ్చాడు. 'గంగోత్రి' రోజుల్లో వైజాగ్ రోడ్డుపై ఎవరూ నన్ను గుర్తుపట్టేవారు కాదు. ఇప్పుడు అదే రోడ్డుపై నడవలేకపోతున్నాను. 'రాకా' షూటింగ్ ముంబైలో జరుగుతోంది. వైజాగ్ ప్రజల కోసం ఒక రోజు బ్రేక్ అడిగి వచ్చాను. అయితే పోలీసులు నన్ను ఎయిర్‌పోర్ట్ నుంచి పువ్వుల్లో పెట్టుకుని తీసుకొచ్చారు. వాళ్లకు థ్యాంక్స్' అని అన్నాడు. ఇక ఎదురుగా ఉన్న కొందరు అభిమానులు ఫొటో కావాలని అడగడంతో అందరూ ఇక్కడికి వచ్చేయండి అని స్టేజీపైకి ఆహ్వానించాడు. ఫ్యాన్స్‌కి నో అని చెప్పటం నా వల్ల కాదమ్మా అని అన్నాడు. ఎనిమిది స్క్రీన్లు ఉన్న ఈ మల్టీప్లెక్స్‌లో 'పుష్ప'లో గడ్డం కింద చేయి పెట్టే పోజు ఉన్న బన్నీ బొమ్మని ప్రదర్శన కోసం ఉంచారు. అలానే అల్లు అర్జున్‌కి సంబంధించిన పలు సినిమా స్టిల్స్ కూడా ఉంచారు. ఇకపోతే ప్రస్తుతం 'రాకా' చేస్తూ బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలోనూ తన 23వ మూవీ చేయనున్నాడు. దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# వెండితెరను వణికించేందుకు రాబోతున్న మీర్జాపూర్..

## ట్రైలర్ వచ్చేది ఆరోజే!

భారతీయ ఓటీటీ చరిత్రలో సరికొత్త సంచలనాలు సృష్టించి, ప్రేక్షకులను విపరీతంగా అలరించిన మోస్ట్ పాపులర్ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'మీర్జాపూర్' ఇప్పుడు బిగ్ స్క్రీన్ పైకి దూసుకొస్తోంది. ఓటీటీ నుంచి నేరుగా వెండితెరపైకి అడుగుపెడుతున్న ఈ భారీ చిత్రం 'మీర్జాపూర్: ది మూవీ' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కాగా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్లేందుకు మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను ఆగస్టు 11న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సోషల్ మీడియాలో అభిమానుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డు పండిట్ (అలీ ఫజల్) మరియు అందరితో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మున్నా భయ్యా (దివ్యేందు) వంటి ఐకానిక్ పాత్రలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేవలం డిజిటల్ స్క్రీన్‌లకే పరిమితం కాకుండా, ఈసారి ఏకంగా వెండితెరపై పవర్-ప్యాక్డ్ యాక్షన్‌తో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు ఈ ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 4న కేవలం థియేటర్లలో మాత్రమే విడుదల కానుంది






# 'చెన్నై లవ్ స్టోరీ' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్.. కిరణ్ అబ్బవరం మూవీ స్ట్రీమింగ్ ఎక్కడ అంటే?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైనర్ 'చెన్నై లవ్ స్టోరీ' థియేటర్లలో మంచి స్పందన అందుకుంది. జులై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. 'బేబీ' సినిమాతో సక్సెస్ అందుకున్న సాయి రాజేశ్, నిర్మాత ఎస్‌కేఎన్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సుమారు రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రపంచవ్యాప్తంగా రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్రబృందం వెల్లడించింది. థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందనతో పాటు.. ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న వారి సంఖ్య కూడా పెరిగింది. ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ సోనీ లివ్ సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఆగస్టు 21 నుంచి ఈ సినిమా ఓటీటీలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అధికారిక స్ట్రీమింగ్ తేదీపై మేకర్స్ లేదా ఓటీటీ సంస్థ నుంచి స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ 'చెన్నై లవ్ స్టోరీ' స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు, ఇప్పటికే చూసి మరోసారి సినిమా చూడాలనుకునేవారికి ఓటీటీ రిలీజ్ మంచి అవకాశంగా మారనుంది. 'చెన్నై లవ్ స్టోరీ' కథ విషయానికి వస్తే.. నివి అనే యువతి తన ప్రియుడు అజయ్‌ను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. పెళ్లికి సిద్ధమవుతున్న సమయంలో అజయ్ తనకు మరో అమ్మాయి అంటే ఇష్టమని చెప్పి ఆమెతో విడిపోతాడు. ఊహించని బ్రేకప్‌తో నివి తీవ్రంగా కుంగిపోతుంది. ఆ బాధ నుంచి బయటపడేందుకు ఆమె స్నేహితులు నివిని చెన్నైకి తీసుకెళ్తారు. కానీ అక్కడ కూడా ఆమె తన గతాన్ని మర్చిపోలేకపోతుంది. క్రమంగా మద్యానికి బానిసగా మారుతుంది. అదే సమయంలో అనుకోకుండా ఆమె జీవితంలోకి స్టీవెన్ శంకర్ అనే యువకుడు వస్తాడు. అనాథ అయిన స్టీవెన్‌కు డైరెక్టర్ కావాలన్నది కల. నివి స్నేహితుల గ్యాంగ్ అతడికి ఆశ్రయం కల్పిస్తుంది. మొదట్లో స్టీవెన్ చేసే పనులు, అతడి ప్రవర్తన నివికి చిరాకు తెప్పిస్తాయి. అయితే కాలక్రమంలో స్టీవెన్ మాటలు, అతడి ఆలోచనా విధానం నివిలో మార్పు తీసుకొస్తాయి. తన గత ప్రేమ వైఫల్యం నుంచి నెమ్మదిగా బయటపడిన నివి.. స్టీవెన్‌కు దగ్గరవుతుంది. ఇద్దరి మధ్య ప్రేమ మొదలవుతుంది. అయితే అప్పుడే నివి గతం మరోసారి ఆమె ముందుకు వస్తుంది. అజయ్ మళ్లీ ఆమె జీవితంలోకి ఎందుకు వచ్చాడు? నివి, స్టీవెన్‌ల ప్రేమకు ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? చివరకు నివి ఎవరిని పెళ్లి చేసుకుంది? అనే అంశాలతో కథ ఆసక్తికరంగా సాగుతుంది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించారు. త్రిగుణ్, దేవీ ప్రసాద్, సిరి హన్మంతు, పి. వాసు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాతో రవి నంబూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు.

# విజయ్ సేతుపతి 'స్లమ్ డాగ్' నుంచి అదిరిపోయే అప్డేట్.. ఇంటెన్స్ లుక్‌లో టబు !

కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్'పై మరోసారి ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలం పాటు చిత్రబృందం నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమాపై చర్చ కూడా తగ్గిపోయింది. తాజాగా మేకర్స్ మళ్లీ ప్రమోషన్ మొదలుపెట్టడంతో 'స్లమ్ డాగ్' మరోసారి వార్తల్లో నిలుస్తోంది. ఈ సినిమా నుంచి తాజాగా సీనియర్ నటి టబుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న టబును 'గౌరి హెగ్డే' అనే పాత్రలో పరిచయం చేశారు. పోస్టర్‌ను పరిశీలిస్తే టబు పాత్ర సినిమాకు చాలా కీలకంగా ఉండబోతుందనే ఆసక్తి కలుగుతోంది. ఆమె పాత్ర స్వభావం, కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతుందనే విషయాలను మాత్రం మేకర్స్ ప్రస్తుతానికి సీక్రెట్‌గా ఉంచారు. అంతేకాదు.. టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సాలిడ్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో కనిపించే మాస్ ఎలిమెంట్స్‌కు విజయ్ సేతుపతి నటన తోడవడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే మంచి బజ్ ఉంది. ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటివరకు ఆలస్యం కారణంగా సైలెంట్‌గా ఉన్న 'స్లమ్ డాగ్' నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. టబు గ్లింప్స్‌తో మొదలైన ఈ కొత్త ప్రమోషన్ క్యాంపెయిన్.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో సినిమాపై హైప్‌ను పెంచే అవకాశం ఉంది

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967